జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
బుధవారం | 29 | అక్టోబర్ | 2025 ◆ పేజీలు : 8

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు : ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి అక్టోబర్28 (ప్రజాజ్యోతి):** తెలంగాణా రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ

మిగతా 2 లో...



# మధిర పట్టణంలో భూగర్భ విద్యుత్ కేబుల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

- **డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**మధిర, ప్రజాజ్యోతి:** భారీ వర్షాలు, తుఫాన్ల సమయంలో కూడా మధిర పట్టణంలోని ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా దిశగా చర్యలు చేపట్టామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. డిప్యూటీ సి.ఎం. మంగళవారం మధిర పట్టణంలో పర్యటించి 27.76 కోట్ల వ్యయంతో చేపట్టిన భూగర్భ విద్యుత్ కేబుల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యం నెరవేరాలంటే విద్యుత్ శాఖ చాలా కీలకమని, ప్రతి రంగ అభివృద్ధికి నాణ్యమైన విద్యుత్ సరఫరా కీలకమని అన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలని పాలసీలను రూపొందించుకొని ప్రభుత్వం సీరియస్ గా పని చేస్తుందని తెలిపారు. పట్టణ ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించాలని లక్ష్యంతో భూగర్భ విద్యుత్ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు. మధిర పట్టణ పరిధిలో ముందస్తుగా 27 కోట్ల 76 లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ 3.5 కిమీ 33 కేవి లైన్, 17.3 కిలో మీటర్ల 11కేవి లైన్, 15 కిలోమీటర్ల

మిగతా 2 లో...

## ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో మా జోక్యం లేదు

- **యూనియన్ ఎన్నికల్లో ఏనాడు తలదూర్చలేదు**
- **యూనియన్ ఎన్నికలు పార్టీలకు అతీతంగా ఉండాలి**
- **కొందరు పోటీదారులు తన మద్దతు మాకేనంటూ ప్రచారం పట్ల మంత్రి తుమ్మల ఆగ్రహం**

**ప్రచారం ఖండించిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ యూనియన్ ఎన్నికల్లో తన పేరు చెప్పి కొందరు పోటీదారులు ప్రచారం చేయడాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఖండించారు. ఏ యూనియన్ ఎన్నికల్లో తన నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడు జోక్యం చేసుకోలేదనీ, కార్మిక సంఘాలు ట్రేడర్స్ యూనియన్ ఎన్నికలు పార్టీలకు అతీతంగా సభ్యులకు ఇష్టమొచ్చిన వ్యక్తులను ఎన్నుకునే ప్రజాస్వామ్యం ఉండాలని మంత్రి తుమ్మల అభిప్రాయం వ్యక్తం చేశారు.నవంబర్ 16 న జరగనున్న ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో ఎవ్వరికి బహిరంగ మద్దతు తెలపలేదని, కొందరు పోటీదారులు తన పేరుతో ప్రచారం చేయడం పట్ల మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ప్యానెల్ ఎన్నికైనా వర్తక వ్యాపార సంస్థలు వ్యాపారులు ఖమ్మం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ఎవ్వరు యూనియన్ లో ఉన్నా అరాచకం బెదిరింపులు లేకుండా ఖమ్మం లో ప్రశాంతంగా వాణిజ్య వ్యాపార కార్యకలాపాలు జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని మంత్రి తుమ్మల తెలిపారు.ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో ఏ వ్యాపారి కూడా తన పేరుతో ప్రచారం చేసి ఎవ్వరిని ప్రలోభపెట్టొద్దని అలాంటి వారిని గుర్తించి చర్యలు విషయంలో రాజీ పడేది లేదని మంత్రి తుమ్మల హెచ్చరించారు.

## చేగొమ్మలో పర్యటించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

- **గ్రామస్తుల యోగ క్షేమాలు తెలుసుకుని పాఠశాల భవనం పరిశీలన**
- **సాదర స్వాగతం పలికిన సొంతూరు ప్రజలు**
- **అండగా ఉంటానని అభయమిచ్చిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం. రఘురాం రెడ్డి**



**పాలేరు ఆర్సి అక్టోబర్ 28 ప్రజాజ్యోతి** ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మంగళవారం నాడు తన స్వగ్రామమైన చేగొమ్మకు వెళ్లి గ్రామ పెద్దలు, వృద్ధులను పలకరించి..ఊరి ప్రజల యోగక్షేమాలు తెలుసుకుని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి నేనున్నానంటూ భరోసా నింపారు. సొంతూరి పర్యటనకు వచ్చిన ఎంపీకి గ్రామస్తులు సాదర స్వాగతం పలికారు. పెద్దాయన ఎలా ఉన్నావ్..? ఆరోగ్యం బాగుంటుందా..?" అంటూ పెద్దలతో మాట్లాడి, అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. తొలుత కాంగ్రెస్ నాయకులు బొలికొండ శ్రీను తండ్రి బొలికొండ వెంకన్న ఇటీవల చనిపోగా వారి నివాసానికి

మిగతా 2 లో...

## రైతన్న లే రథ సారథులు సేంద్రీయ సాగు చేపట్టాలి..



- **మెప్మా ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే..**

**కల్లూరు అక్టోబర్ 28 ప్రజాజ్యోతి :** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోనీ పుల్లయ్య బంజారా కాశ్మీరా శివాలయం (కల్లూరు అప్పయ్య గుడి) ఆవరణలో మంగళవారం మెప్మా జిల్లా మిషన్ కోఆర్డినేటర్ సుజాత ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు మల్లికా మరియు ఐకెపి రాజీవ్ చైతన్య లను ప్రారంభించిన సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి రైతులే రథసారదలని రైతు సుభక్షంగా ఉండాలని రైతులు పడిన కష్టానికి ఫలితాలు పొందాలని దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని విక్రయించుకోని మద్దతు ధర బోనస్ పొందాలని రైతులకు సూచించారు. రైతు సోదరులు తాత్కాలిక

మిగతా 2 లో...

# మధిర పట్టణంలో భూగర్భ విద్యుత్ కేబుల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి...)
ఎల్.టీ. లైన్ భూగర్భంలో వేయడం జరుగుతుందని అన్నారు. మధిర సబ్ స్టేషన్ నుంచి ఆత్కూరు రింగ్ రోడ్డు, విజయవాడ రోడ్డు లోని హెచ్.పి. గ్యాస్ గోడౌన్ (రెండు వైపులా), వైయస్సార్ విగ్రహం నుండి అంబర్ పేట చెరువు వరకు ప్రస్తుత 11 కేవి ఓవర్ హెడ్ లైన్లను భూగర్భంలో మార్చుటకు ప్రతిపాదించామని, నందిగామ బైపాస్ రోడ్డు హెచ్.పి. పెట్రోల్ బంకు నుండి డంప్ యార్డ్ వరకు భూ గర్భ విద్యుత్తు లైన్ పనులు ప్రతిపాదించామని అన్నారు. భూగర్భ విద్యుత్ లైన్లు వేయడం వల్ల మధిర పట్టణంలో వైర్లు వేలాడకుండా అందంగా కనపడుతుందని, కాలుష్యం, విద్యుత్ ప్రమాదాలు తగ్గుతాయని, రోడ్ల పక్కన మంచి చెట్లు పెంచుకోవచ్చని అన్నారు. భారీ వర్షాలు, తుఫాన్ల సమయంలో కూడా మధిర పట్టణంలోని ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఉంటుందని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యుత్ అంబులెన్స్ లను ట్రాన్స్ ఫార్మర్ తో సహా అవసరమైన సామాగ్రి, టెక్నిషియన్స్ తో ఏర్పాటు చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కనీసం ఒక విద్యుత్ అంబులెన్స్ అందుబాటులో ఉండాలని అన్నారు. విద్యుత్ సమస్యలపై 1912 ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే హాజరు కావడం జరుగుతుందని అన్నారు. ఇందిరా గిరి జల వికాసం క్రింద సోలార్ పంప్ సెట్ల ద్వారా సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గ్రీన్ ఎనర్జీ పెంపు లక్ష్యంగా ప్రత్యేక పాలసీ తీసుకొని వచ్చామని, మహిళా సంఘాలతో రూరల్ ప్రాంతాల్లో విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర హస్తకళల సంస్థ అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాసాచారి, ఆర్ అండ్ బి ఇఇ తానేశ్వర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న లే రథ సారథులు సేంద్రీయ సాగు చేపట్టాలి..



(మొదటి పేజీ తరువాయి...)
ప్రయోజనం కోసం రసాయనాలు ఎరువులు విరివిగా ఉపయోగించకుండా కొద్ది కొద్దిగా భూమిని సేంద్రీయ ఎరువులు వాడి సేంద్రియ పద్ధతిలో పంట పండించే విధానానికి మరలాలని కోరారు. దీని ద్వారా భూమి సారవంతము పెరగడంతో పాటు మనం ఆరోగ్యంగా స్థాయిని పెంచుకోవడానికి దోహదపడుతుందని అన్నారు.ఈ సందర్భంగా మెప్మా కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మార్వో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గత బోనస్ రూపంలో 6740 మంది కల్లూరు మండల రైతులు గాను 20 కోట్లు పొందినారు. రైతు సోదరులకు సమస్య ఎదురుగా కాకుండా చూస్తామని అధికారులకు సమన్వయంతో సత్వర పరిష్కరించుకోవాలని ఆదేశించారు. రైతులకు కమిటీ నిర్వాహకులు అందుబాటులో నిబంధన ప్రకారం రిజిస్టర్, టార్పాలిన్, పట్టాలు, గన్ని బ్యాగ్స్, అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పులి సాంబశివుడు వ్యవసాయ అధికారి రూప, ఐ సి డి ఎస్ అధికారి సి డి పి ఓ నిర్మల జ్యోతి, కల్లూరు ఎస్సై డి హరిత, ఏటీఎం కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, కాంగ్రెస్ మండల నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, పెద్ద బోయిన నారాయణరావు, మాడిశెట్టి వెంకటేశ్వర్లు, అధిక సంఖ్యలో రైతులు కమిటీ సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు: ఎమ్మెల్యే రాగమయి

(మొదటి పేజీ తరువాయి...)
తెలంగాణ రాష్ట్రానికి రెవిన్యూ మంత్రి అందరికీ అనుకూలమైన వ్యక్తి అని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, సుఖ సంతోషాలతో, అభివృద్ధి చెందాలని, ఇంకా ప్రజలకు మెరుగైన సేవలు అందించే శక్తి ఆ భగవంతుడు ప్రసాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు శివ వేణు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, మందపాటి ముత్తారెడ్డి, మందపాటి పద్మ జ్యోతి, రవీందర్ రెడ్డి, దూదిపాళ్ల రాంబాబు, సుఖ భోగి రాము, తోట సుజలా రాణి, గణేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు విరివిగా పాల్గొన్నారు.

## చేగొమ్మలో పర్యటించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



(మొదటి పేజీ తరువాయి...)
వెళ్లి వెంకన్న చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

### ప్రభుత్వ పాఠశాలకు ఇచ్చిన తమ భవనం పరిశీలన

చేగొమ్మ గ్రామంలో దశాబ్దాల కిందట ప్రభుత్వ పాఠశాలకు కేటాయించిన స్వగృహాన్ని ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పరిశీలించారు. తరగతి గదులను, నిరుపయోగంగా ఉన్న పై అంతస్తును పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేయిస్తానని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిషన్ రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, చేగమ్మ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ రాధాకృష్ణ తోపాటు పలువురు ఉపాధ్యాయులు నాయకులు కొండపర్తి సురేష్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన పొంగులేటి జన్మదిన వేడుకలు



**వేంసూరు, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి)** రాయుడుపాలెం గ్రామంలో పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మేకల చిట్టిబాబు ఖమ్మంపాటి అంజయ్య మద్దాల వరప్రసాద్ మేకల శ్రీను ఖమ్మంపాటి కృష్ణ సాదు శ్రీను కొంగల అశోకు ఖమ్మంపాటి వేణు మద్దాల వెంకటేశ్వరరావు మద్దాల పున్నమయ్య మలమంటి వెంకటేశ్వరరావు గౌడెల్లి శివ తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## ఎంఈఓ రాయల వీరాస్వామినీ మర్యాదపూర్వకంగా కలిసిన ప్రవేట్ పాఠశాల యాజమాన్యం



**పాలేరు ఆర్సీ అక్టోబర్ 28 ప్రజాజ్యోతి:** కూసుమంచి మండల విద్యా శాఖ అధికారిగా నూతన బాధ్యతలు స్వీకరించిన రాయల వీరాస్వామిని మంగళవారం మండల ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.. కలిసిన వారిలో చందన స్కూల్ కరస్పాండెంట్ బి. నాగార్జున, ప్రగతి స్కూల్ కరెస్పాండంట్ కె. సీతారాములు, విద్యా వికాస్ విద్యా నీకేతన్ కరెస్పాండంట్ దార. శేఖర్, విజన్ స్కూల్ కరెస్పాండంట్ ఎండీ అజ్జు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి చెక్కును, రూ. 2,50,000 నగదు అందజేత



**రఘునాధపాలెం ప్రజా జ్యోతి** గత కొన్ని రోజుల నుంచి తలకు సంబంధించిన సమస్యతో బాధపడుతున్న రఘునాధపాలెం మండలం పువ్వాడ ఉదయ్ నగర్ కు చెందిన భూక్య ఉపేంద్ర, ఎల్ ఓ సి కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన ఎల్ ఓ సి అక్షరాల రెండు లక్షల యాభై వేల 2,50,000 రూపాయల నగదు చెక్కును వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సిఫారసు మేరకు మంజూరైన నగదు మంగళవారం మంత్రి కార్యాలయం లో చెక్కును బాధితులు కు అందజేసిన తెలంగాణ రాష్ట్ర యువజన నాయకులు డాక్టర్ శ్రీ తుమ్మల యుగంధర్ బాధితురాలు చెక్కు అందజేసిన సందర్భంగా ఇరువురికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## టపాలగూడెం బస్తీ దవాఖాన, మల్లెమడుగు ఆమ్ సెంటర్ ను సందర్శించిన డి.ఎం.హెచ్.ఓ....



**ఖమ్మం రూరల్, ప్రజాజ్యోతి :** ఖమ్మం రూరల్ మండలంలోని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కళావతీ బాయి టపాలగూడెం బస్తీ దవాఖానను సందర్శించారు. దవాఖానలో పేషంట్ ఓ.పి. రిజిస్టర్ తో పాటు ఇమ్యూనైజేషన్ రిజిస్టర్లను పరిశీలించారు. దవాఖానకు వచ్చిన రోగులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. డాక్టర్, సిబ్బంది పనితీరు గురించి, అందుతున్న సేవల గురించి, ఇస్తున్న మందుల గురించి తెలుసుకున్నారు. ఫార్మసీ, ల్యాబ్ విభాగాలను తనిఖీ చేశారు. ప్రజలకు అందుబాటులో వుండి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, సమయపాలన పాటించాలని, సిబ్బంది చురుగ్గా వుండాలని, హాస్పటల్ వాతావరణాన్ని ఆహ్లాదంగా ఉంచాలని, పేషంట్ల సేవల కోసమే మనం విధులు నిర్వర్తిస్తున్నామని, విధుల్లో నిర్లక్ష్యం పనికిరాదని, రిపోర్ట్లను ఆన్లైన్, ఆఫ్లైన్ లో ఆలస్యం చేయకుండా పంపించాలని, మందులను సరైన విధంగా భద్రపరచాలని తెలిపారు. అనంతరం మల్లేమడుగు ఆమ్ సెంటర్ ను సందర్శించి మెడికల్ ఆఫీసర్ కు, సిబ్బంది కి పలు సూచనలు చేశారు.

## ఘనంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు..



**ఖమ్మం రూరల్, ప్రజాజ్యోతి :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు బోయిన సంగయ్య ఆధ్వర్యంలో ఎదలాపురం మున్సిపాలిటీ నాలుగో డివిజన్ జలగం నగర్ లో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి జన్మదిన వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు అజ్మీర అశోక్ నాయక్, కందుకూరు వెంకటనారాయణ, తమ్మినేని నవీన్, ఎదులాపురం మున్సిపాలిటీ యువజన కాంగ్రెస్ నాయకులు బోయిన సాయి యాదవ్, సంఘాని వెంకటేష్, వెంపటి రవి, చిన్న నాయుడు, సయ్యద్, నాగయ్య, అబ్దుల్, కృష్ణ, మహేష్ కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి అక్టోబర్28(ప్రజా జ్యోతి)** పట్టణంలోని అయ్యగారి పేట లో ప్రాథమిక సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, రైతు పండించిన ధాన్యం దళారులకు అమ్మి మోసపోవద్దు అని, ఆఖరి గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి, నేరుగా రైతు ఖాతాల్లోకి డబ్బులు జమ చేస్తుందని రైతులకు వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలో ముందుండాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతును రాజు చేసేందుకు లక్ష్యంతో ఉన్నదని, ప్రతి రైతు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి చెందాలని కోరారు. మేంధా తుఫాన్ కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా, అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకొని,వాళ్లకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సత్యనారాయణ,ఏపీవో బాబురావు,సీఈవో వీరస్వామి, సిబ్బంది విజయ్,సతీష్, నాయకులు గాదె చెన్నకేశవరావు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, శివ వేణు,గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,కమల్ పాషా,కాంగ్రెస్ నాయకులు, రైతులు ఉన్నారు.

# తన్నీరు సత్యనారాయణ భౌతిక కాయానికి మాజీ ఎంపీ నామ నివాళ్లు

- **మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు కు మాజీ ఎంపీ నామ పరామర్శ**



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** కేసీఆర్ కు బావ, మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు తండ్రి సత్యనారాయణ మృతి పట్ల బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. మరణ వార్త తెలిసిన వెంటనే మాజీ నామ నాగేశ్వరరావు హైదరాబాద్ నందు కోకాపేట్‌లోని హరీశ్ రావు నివాసానికి వెళ్లి దివంగత సత్యనారాయణ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థించారు.అనంతరం హరీశ్ రావు తో మాట్లాడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చినారు.

# డిప్లొమా కోర్సులకు దరఖాస్తు గడువు నవంబర్ 27 వరకు పొడిగింపు

- **ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక డిప్లొమా కోర్సులకు దరఖాస్తు గడువు నవంబర్ 27 వరకు పొడిగించడం జరిగిందని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల నందు డిప్లొమా ఇన్ అనస్థీషియా టెక్నిషియన్, డిప్లొమా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నీషియన్ 2 సంవత్సరాల వ్యవధి గల కోర్సులలో 30 చొప్పున సీట్లు ఉన్నాయని, ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.అర్హులైన విద్యార్థులలో మొదటి ప్రాధాన్యత బైపిసి విద్యార్థులకు ఉంటుందని, తర్వాత ఎంపిసి,ఇతర విద్యార్థులకు తదుపరి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.అభ్యర్థులు ముందుగా https://tspmb.telangana.gov.in/ నందు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు ఫారం ప్రింట్ తీసుకొని అవసరమైన ధృవపత్రాలతో కలిపి నవంబర్ 27 సాయంత్రం ఐదు గంటల లోపు ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో సమర్పించాలని, మరిన్ని వివరాల కోసం https://gmc.khammam.org వైబ్ సైట్ పరిశీలించాలని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వర్ధిల్లు వెయ్యేళ్లు జీవించు నూరేళ్లు

- **ఊరువాడ పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు**
- **బైక్ ర్యాలీలతో హోరెత్తిన ఉమ్మడి ఖమ్మం జిల్లా**
- **రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాల నిర్వహణ**
- **వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఖమ్మం ఎంపీ ఆర్ఆర్ఆర్**





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** వర్ధిల్లు వెయ్యేళ్లు,జీవించు నూరేళ్లు,తరించే నీవాళ్లు,స్మరిస్తూ అయినోళ్లు నేలతల్లి గొంతుఎత్తి పల్లెలన్నీ పళవించి తెలిపినాయి నీకూ ఈ క్షణం జన్మదిన శుభాకాంక్షలే అంటూ ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఊరువాడ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలను మంగళవారం అట్టహాసంగా నిర్వహించారు.పొంగులేటి అభిమానులు బైక్ ర్యాలీలతో ఉమ్మడి ఖమ్మంజిల్లాను హోరెత్తించారు. పురవీధులన్నీ శీనన్న కటౌట్లు, ఫ్లెక్సీలు, భారీ హోర్డింగ్ లతో డిపోయాయి.ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ప్రతీ పల్లెల్లో శీనన్న పుట్టిన రోజు వేడుకల కోలాహలమే కనిపించింది. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు పొంగులేటి శీనన్న పిలుపు మేరకు ఆయన అభిమానులు, కాంగ్రెస్ నేతలంతా సమాజ, సామాజిక కార్యక్రమాల్లోనే నిమగ్నమయ్యారు.ఖమ్మం,కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో మంత్రి పొంగులేటి ఖమ్మం,కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో పుట్టినరోజు సంబురాలు అంబరాన్నంటాయి.ఖమ్మం క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలను నిర్వహించారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి హాజరై కేక్ కటింగ్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగాఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శీనన్న పుట్టిన రోజు సంబురాలను కోలాహలంగా నిర్వహించారు.వరంగల్ క్రాస్ రోడ్డులో వెంపటి రవి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. మెఫీ మానసిక వికలాంగుల కేంద్రంలో భూక్య సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది.నేలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తిరుమలాయపాలెం మండలంలో బెల్లం శ్రీను ఆధ్వర్యంలో శీనన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముదిగొండ మెయిన్ సెంటర్ లో దేవరపల్లి అనంత రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఎం.వి. పాలెంలో మందపల్లి నాగమణి ఆధ్వర్యంలో శీనన్న జన్మదిన వేడుకలను నిర్వహించారు. గ్రెయిన్ మార్కెట్ ఏరియాలో భీమనాథుల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో, ఖమ్మం ఖానాపురంలో ని శ్రీ అభయ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో అయ్యప్పస్వాములకు డీసీసీ నాయకులు గుర్రాల శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.కాల్వఒడ్డులో అన్న క్యాంటీన్ లో మద్ది కిశోర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 60వ డివిజన్ కార్పొరేటర్ బద్దె నిరంజన్ ఆధ్వర్యంలో రామన్నపేటలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఖమ్మం నగరంలో పారా ఉదయ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి,బాణాసంచాలను కాల్చారు.మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు ఆధ్వర్యంలో వెంకటగిరిలో కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల కేంద్రంలో ఉడుముల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, బైక్ ర్యాలీ కార్యక్రమాలను నిర్వహించారు.సింగరేణి మండలంలో జరిగిన శీనన్న జన్మదిన వేడుకల్లో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఇంకా అనేక ప్రాంతాల్లో శీనన్న జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.

# జర్మనీలో ఎలక్ట్రీషియన్ ఉద్యోగాలకై అక్టోబర్ 30న ఎన్రోల్మెంట్ డ్రైవ్

- **జిల్లా ఉపాధికల్పన అధికారి శ్రీరామ్**
- **ఖమ్మం టేకులపల్లి ప్రభుత్వ ఐటిఐ క్యాంపస్ లోని మోడల్ కెరీర్ సెంటర్ లో ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహణ**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక జర్మనీ దేశంలో ఎలక్ట్రీషియన్ ఉద్యోగాల కోసం ఎలక్ట్రీషియన్ ట్రేడ్ లో ఐటిఐ పూర్తి చేసి, రెండు సంవత్సరాల అనుభవం ఉన్న 19 నుండి 30 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు ఈనెల 30న ఉదయం 10.00 గంటలకు ఖమ్మం టేకులపల్లి ప్రభుత్వ ఐటిఐ క్యాంపస్ లోని మోడల్ కెరీర్ సెంటర్ లో టామ్ కామ్ ఆధ్వర్యంలో నిర్వహించు ఎన్రోల్మెంట్ డ్రైవ్ కు తమ సర్టిఫికెట్లతో హాజరు కావాలని జిల్లా ఉపాధికల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపికైన అభ్యర్థులకు వేతనం 2 లక్షల 60 వేల నుంచి 2 లక్షల 70 వేల రూపాయల వరకు అందుతుందని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు నేరుగా ఎన్రోల్మెంట్ డ్రైవ్ కు హాజరు కావాలని జిల్లా ఉపాధికల్పన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తన్నీరు హరీష్ రావు తండ్రి మృతి పట్ల మాజీ మంత్రి పువ్వాడ సంతాపం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు అనారోగ్యంతో మరణించరు. పార్థివాదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హరీష్ రావు ని కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.సత్యనారాయణ మరణం కుటుంబానికి తీరని లోటని సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు.

# ఆన్లైన్ ఓపెన్ హౌస్ ప్రారంభించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ప్రజా సంక్షేమం, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు ఉపయోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తోనే నేరాలు నియంత్రణలో ఉన్నాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.పోలీస్ అమరవీరులసంస్మరణ దినోత్సవాలను ఫ్లాగ్ డే పురస్కారించుకొని సిటీ ఆర్మ్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మంగళవారం ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ ప్రారభించారు.పోలీసులు వినియోగించేఫింగర్ ప్రింట్ యూనిట్, బాంబ్ డిస్పోజల్, పోలీస్ జగిలాలు శ్రమించే తీరు, పనివిధానం, సైబర్ నేరాలను పసిగట్టే విధానాలు, బ్రీత్ ఎనలైజర్స్ తదితరాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.చోరీలు, హత్యలు మాదకద్రవ్యాలను జాగిలాలు నేరగాళ్లను గుర్తించే విధానం, బాంబులు కనిపెట్టే తీరు తదితరాల ప్రదర్శన విద్యార్థులను ఆశ్చర్యచకితులను చేసింది. డాగ్ స్క్వాడ్ విన్యాసాలు అలరించాయి. నేరస్తులను,బాంబులను గుర్తించటం, క్రమశిక్షణతో డాగ్ హ్యాండీలర్స్ ఆదేశాలు పాటించే తీరు విద్యార్థులను ఆకర్షించాయి.పోలీస్ అధికారులు విద్యార్థులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా అమరవీరుల సంస్మరణ దినం ఔన్నత్యాన్ని వివరించారు. పోలీస్ శాఖ వినియోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, క్లూస్ టీం, కమ్యూనికేషన్స్, డాగ్ స్క్వాడ్ విన్యాసాలు, పనితీరును వివరించారు.కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏసీపీలు నర్సయ్య, సుశీల్ సింగ్,ఆర్ఐ కామరాజు,శ్రీశైలం,సురేష్,సాంబశివ రావు, క్లూస్ టీమ్ ఇన్స్పెక్టర్ నరేష్,ఐటి కోర్ టీమ్ హేమనాథ్ పాల్గొన్నారు.





## మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు మరణించడం తో పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చితారు నాగేశ్వ రావు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు,రైతు నాయకులు చావ వేణు బాబు,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ యెన్నం శెట్టి అప్పారావు,దిల్ తదితర నాయకులు హాజరైనారు.

## యస్.బి.ఐ.టి. అధ్యాపకురాలు కె. యోజన కు డాక్టరేట్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల ఈ.సి.ఈ. విభాగపు అధ్యాపకురాలు కె. యోజన తమిళనాడు అన్నామలై విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. డీప్ లెర్నింగ్ బేస్డ్ అప్రోచ్ ఫర్ క్లాసిఫికేషన్ అండ్ ఐడెంటిఫికేషన్ ఆఫ్ అప్తల్ మిక్ ఇమేజస్" అనే అంశం పై డా ఎల్. ధిలైరాని పర్యావేక్షణలో తను చేసిన పరిశోధనకు గాను ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్ విభాగం నుండి పట్టాను పొందినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు.అధ్యాపకులు నిరంతర విద్యార్థులని, అత్యంత అనుభవం కలిగిన కె. యోజన డాక్టరేట్ పట్టా తమ కళాశాలకు, ఎలక్ట్రానిక్స్ విభాగానికి, విద్యార్థులకు దోహదపడుతుందని కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు యోజనాను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె. రవీంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

## యువ భారత్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయం

- **ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా లక్ష రూపాయలు ఆర్థిక సహాయం**



**వేంసూరు :అక్టోబర్ 28(ప్రజాజ్యోతి )**కొన్ని రోజుల క్రితం దిద్దుపూడి గ్రామానికి చెందిన జుంజునూరి వెంకటేశ్వరరావు కి కరెంటు షాక్ తగిలి తీవ్రమైన గాయాలతో హైదరాబాదులోని సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు . ట్రీట్మెంట్ చేపించుకోవడానికి డబ్బు లేక ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న విషయాన్ని తెలుసుకున్న యువ భారత్ శక్తి ఫౌండేషన్ దాతల సహాయ సహకారాలతో సోషల్ మీడియా ద్వారా అతని ట్రీట్మెంట్ కోసం రూ. 1,00,000/– ఫండింగ్ చేయడం జరిగింది. ఆ మొత్తం లక్ష రూపాయలు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న జుంజునూరి వెంకటేశ్వరరావు కుటుంబానికి అండగా నిలబడి ఆర్థిక సహాయం చేసిన దాతలకు మరియు ఆ కుటుంబాన్ని ఆదుకున్న యువభారత శక్తి ఫౌండేషన్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# మరో రోజు దిశ సమావేశం నిర్వహణ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి

- **ఖమ్మం జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించి కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్షించిన ఎంపి**




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** దిశ సమావేశం మరో రోజు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ పరిశ్రమలు, పౌర సరఫరాల శాఖపై గత దిశ సమావేశం లో తీసుకున్న నిర్ణయాల అమలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరో రోజు దిశ సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిఐని కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



**కారేపల్లి, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:** సింగరేణి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఎన్. సాగర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంగళవారం సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసిన స్వీట్లు తినిపించి, శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో శాంతి భద్రతా వ్యవస్థ,ప్రజా సేవలు, పోలీస్ విభాగం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ జరిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుగులోత్ భీముడు నాయక్,సొసైటీ డైరెక్టర్ భానోత్ హీరోలాల్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుగులోత్ హర్ష నాయక్,యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ రాజేష్ నాయక్,వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ లావుడియా రాజ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ చందర్,బాబు,మంగ్య,గాంధీ,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ ఆశ్రమంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**మధిర ప్రజా జ్యోతి** అందరికీ సుపరిచితులు కాంగ్రెస్ నాయకులు రాఘవ రెడ్డి స్వరాజ్యం ల కుమారుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు అనాధ ఆశ్రమంలో ఘనంగా నిర వ్హించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ ఎర్రగుంట లక్ష్మిరమేష్ గసారధ్యంలో మతిస్థిమితం కోల్పోయిన మానసిక వికలాంగులకు పండ్లు స్వీట్లు అందించి అనంతరం మహోన్నతమైన అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పాలిట పెన్నిధి ఎన్నో పదవులను అధిరోహించి తెలంగాణ రాష్ట్రంలోనే ఎదురులేని వ్యక్తిగా గొప్ప శక్తిగా ఎదుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముఖ్య భూమిక పోషించిన గొప్ప నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ అన్నదానం నిర్వహించిన వారి అభిమానులకు ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇదేమి రోడ్డు జర పట్టించుకోండి సారు

- **భరణిపాడు రహదారి -ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు**





**వేంసూరు :అక్టోబర్ 28(ప్రజాజ్యోతి )** మండలకేంద్రంలో శివారు గ్రామమైన భరణిపాడు రోడ్డు పరిస్థితి ఇలా ఉంది అడుగు తీసి అడుగు వేసే పరిస్థితి లేదు ఇంకా వాహనాలు పరిస్థితి చెప్పనక్కరలేదు అసలే కొట్టుకుపోయిన రోడ్డు అందులోనే నిరంతరం తిరిగే ట్రిప్పర్లు ఈరహదారి ఆంధ్రప్రదేశ్ సరిహద్దుకు దగ్గర కావటంతో నిత్యం వాహనాలు రద్దీ ఉంది పెద్ద వాహనాలు తిరగడంతో పూర్తిగా పాడైపోయింది దీనివల్ల వర్షం నీరు నిలువటం తో ఆరోగ్యం అటకెక్కింది నిత్యం నీరు ప్రవాహం ఉంది భరణిపాడు స్కూల్ దగ్గర నుండి సొసైటీ వరకు నీరు రోడ్డుపై ఉంది ఇళ్లల్లో నీరు కూడా రోడ్డులోకి వచ్చి మరి అధ్వాన్నంగా మారింది అధికారులు వెంటనే స్పందించి త్వరగా నిర్మాణం చేపట్టాలని గ్రామ పెద్దలు మందపాటి మహేశ్వరరెడ్డి కోరారు సారు జర మా రోడ్డు చూడరా అంటూ గ్రామస్తులు కోరుతున్నారు.

## చేపల మార్కెట్ మహిళల ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు



**పాలేరు ఆర్సీ అక్టోబర్ 28 ప్రజా జ్యోతి** రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం పాలేరు గ్రామంలో పార్క్ ఎదురుగా ఉన్న చేపల మార్కెట్లో మహిళామణులందరూ కలిసి మంత్రి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు మాట్లాడుతూ వచ్చే సారి ఎన్నికల్లో కూడా శ్రీనన్న అఖండ మెజార్టీతో విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు.

## ఆటో బోల్తా స్వల్ప గాయాలు



**కల్లూరు అక్టోబర్ 28 ప్రజాజ్యోతి** కల్లూరు మండలం ముగ్గు వెంకటాపురం గ్రామ శివారులో ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆటో బోల్తా పడింది. కుర్నవల్లి గ్రామం నుండి ముత్తగూడెం గ్రామానికి ప్రయాణ క్రమంలో కోతులు గుంపు అకస్మాత్తుగా రోడ్డు పైకి రావడంతో ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే స్థానిక గ్రామస్తులు స్పందించి ప్రయాణికుల సంబంధించిన వారికి సమాచారం తెలిపి వేరే వాహనం ఏర్పాటు చేసి సహాయం చేశారు. కోతుల బెడద తో పాఠశాల విద్యార్థులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని ప్రజా నాయకులు అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు



**ముదిగొండ అక్టోబర్ 28( ప్రజా జ్యోతి )**రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ముదిగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి,అన్నదాన కార్యక్రమం ప్రాంభించిన మంత్రి కార్యాలయం ఇంచార్జ్ దయాకర్ రెడ్డి, జిల్లా నాయకురాలు స్వర్ణ కుమారి కార్యక్రమం లో పాల్గొన్న దేవరపల్లి అనంతరెడ్డి, సంజీవ్ రెడ్డి, వట్టికూటి సైదులు, కందుల రంగారావు, అంజలి,బ్రాహ్మరెడ్డి, కన్నయ్య, నాగార్జున్ రెడ్డి,శ్రీనివాస్ రావు,ఉపేందర్, లడ్డ,రాజేష్, రాంప్రసాద్, ఉమ్మరావు, ఉదయ్, రఫీ, రాజు, అప్పిరెడ్డి, వెంకటేశ్వర్లు.. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



**కారేపల్లి,అక్టోబర్ 28,ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో మంగళవారం జన హృదయనేత తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అనుసురుడైన ఇమ్మడి తిరుపతిరావు ఆధ్వర్యంలో పొంగిలేటి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్ నందు పొంగులేటి శ్రీనన్న జన్మదిన వేడుకలు అభిమానులు, నాయకులు,నేతలు, ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.అనంతరం భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, పలువురు నేతలు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ ఖమ్మం జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమందికి సహాయ సహకారాలు అందిస్తూ ప్రజల హృదయాల్లో కొలువుదీరిన వ్యక్తి పొంగులటి శీనన్నఅని కొనియాడారు.నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని, ఆయన చేసే ప్రతి పని విజయవంతం కావాలని భగవంతుని ప్రార్థిస్తూ శీనన్న పై ఉన్న తమ అభిమానాన్ని చాటుకున్నారు.ప్రజా పాలనలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప వ్యక్తి అని తెలిపారు.నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలుస్తూ వైద్య, విద్యా రంగాల్లో పలువురికి సహాయ సహకారాలు అందిస్తూ ప్రజాభిమానం చూరగొన్న శ్రీనన్న అందరి హృదయాల్లో చిరస్థాయిగా ఉంటాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ మహిళ నాయకురాలు పగడాల మంజుల,మాజీ ఎంపీటీసీ ఇమ్మడి రమాదేవి,మండల మహిళా అధ్యక్షురాలు వీసాల ఛాయాదేవి,పరస ట్రస్ట్ చైర్మన్ పర్స పట్టాభి రామారావు, బానోత్ రామ్మూర్తి నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్,మాదారం మాజీ గ్రామ సర్పంచ్ అజ్మీర్ నరేష్ నాయక్,మల్లెల నాగేశ్వరరావు,మాజీ మండల రైతుబంధు కన్వీనర్ గుగులోతు శ్రీను నాయక్,మల్లేష్ యాదవ్,గూగులోత్ సంతోష్,మజీద్ పాషా,మేదరి ప్రతాప్,ఎండి అనీఫ్,తాజుద్దీన్,మాజీ ఎంపిటిసి అలోత్ ఈశ్వరి నందరాజ్,షఫీ,రమేష్, వాంకుడోత్ గోపాల్ నాయక్, ఎండి యాకూబ్ అలీ,దేగల ఉపేందర్,కురస సత్యనారాయణ,నాగళ్ళ జగన్, పోలగాని శ్రీను,తాజుద్దీన్,రామారావు,సైదులు,తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి పార్థీ వ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రవతి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ ఆరోగ్యంతో మరణించారు. సత్యనారాయణ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి. కుటుంబ సభ్యులను ఓదార్చు తన ప్రగాడ సానుభూతి తెలిపారు.

# ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

- **కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. కోట రాంబాబు, అయిలూరి వెంకటేశ్వర రెడ్డి**



**మధిర ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గ జన్మదిన వేడుకలను మధిరలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. కోట రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీనన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండి ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఈ సందర్భంగా కోరారు. అనంతరం స్థానిక కెవిఆర్ హాస్పిటల్ నందు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి అనేక మంది అభిమానులు రక్తదానం చేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి యన్నం కోటేశ్వరరావు, కటికల సీతారాంరెడ్డి, అమరవాది సత్యనారాయణ రెడ్డి, యర్రగుంట రమేష్, మొగిలి అప్పారావు, కపిలవాయి సత్యనారాయణ రాజు, బండి వెంకటేశ్వర్లు, అయిలూరి జనార్దన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, పూర్ణయ్య, సుభాష్, నరసింహారావు, బుర్రా వెంకటనారాయణ, బాధా కృష్ణారెడ్డి, గుండా వీరారెడ్డి, గొడుగు కృష్ణ, నరోత్తమ రెడ్డి, గాలి కృష్ణ, గుండ్ల రత్నబాబు, చిలకా రాజేంద్ర ప్రసాద్, వెంపాటి ప్రభాకర్, షేక్ సలీం, అక్కినపల్లి నాగేశ్వరావు, రాము, సోమ రవి కాంత్, తమ్మిశెట్టి బాలకృష్ణ, కాశి కోటేశ్వరరావు, కూరపాటి రమేష్, ఇర్మియా, వెంపాటి రమేష్, దోర్నాల మణిబాబు, తుపాకుల శ్రీనివాసరావు, యర్రం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్లుగా సింగరేణి మండల వాసులు



**కారేపల్లి, అక్టోబర్ 28, ప్రజా జ్యోతి :** వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్లుగా సింగరేణి మండలానికి చెందిన ఐదుగురు సభ్యులు సోమవారం నియమితులయ్యారు.దీనిలో భాగంగా వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ సమక్షంలో గుండ్లజగన్నాథం( సీతారాంపురం), లావుడియ రాజ్ కుమార్( భాగ్యనగర్ తండా ),ధనసరి సుమలత( పేరుపల్లి ),భూక్యా పద్మ (గిద్దేవారిగూడెం),పోతుల నరసింహారావు( రేలకాయలపల్లి)లు ఆత్మ కమిటీ డైరెక్టర్లుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం వారి అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల , మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, మండల కాంగ్రెస్ నాయకులు గుగులోత్ భీముడు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హర్ష నాయక్, అజ్మీర వీరు ,సీతారాంపురం కాంగ్రెస్ నాయకులు నాగండ్ల జగన్, తదితరులు పాల్గొన్నారు.

## యాకుబ్ పాషా ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

**తల్లాడ, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన మైనార్టీ సెల్ నాయకులు షేక్ యాకుబ్ పాషా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జన్మదిన వేడుకల కేకును కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు తుమ్మలపల్లి రమేష్, గోవిందు శ్రీనివాసరావు(ట్రాక్టర్), కోసూరి వెంకటేశ్వర్లు (లోకల్ కేవీ),హాజరై చిన్నారితో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీనివాసరెడ్డి రాష్ట్రంలోని మంత్రిగా ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని తెలిపారు. ప్రజల హృదయాలను గెలుచుకున్న పొంగులేటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకొని, రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరం ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అయినాల నరసింహారావు, పడాల లక్ష్మణ్,తాళ్ల ఆగస్టీన్,సూధా వెంకటేశ్వర్లు,ఎండి బాబు, అక్బర్ బాషా,పిన్ని వెంకటేశ్వర్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అక్రమ వన్యప్రాణి ఉత్పత్తుల వ్యాపారంపై డబ్ల్యూ సి సి బి టాస్క్ ఫోర్స్ సంయుక్త దాడులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లాలో అక్రమ వన్యప్రాణి ఉత్పత్తుల వ్యాపారాన్ని అరికట్టేందుకు, వైల్డ్‌లైఫ్ క్రైమ్ కంట్రోల్ బ్యూరో చెన్నై అసిస్టెంట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో, ఖమ్మం అటవీ టాస్క్ ఫోర్స్ సిబ్బంది సంయుక్తంగా ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు.స్వాధీనం వివరాలు ఈ ఆపరేషన్‌లో భాగంగా, ఖమ్మం టౌన్‌లోని కమాన్ బజార్, గాంధీ చౌక్ ప్రాంతాల్లో దాడులు జరిపి,అధికారులు నిషేధిత వన్యప్రాణి భాగాలను స్వాధీనం చేసుకున్నారు.ప్రధానంగా స్వాధీనం చేసిన వస్తువులు జంతువుల గోర్లు,పళ్ళు సీ ఫ్యాన్ సముద్ర జీవజాతికి చెందిన నిషేధిత వన్యప్రాణి వస్తువులు మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు వ్యాపార లావాదేవీలకు ఉపయోగించినవి.ఈ సంయుక్త ఆపరేషన్ డబ్ల్యు సీసీబీ చెన్నై,ఖమ్మం టాస్క్ ఫోర్స్ అధికారుల సమన్వయంతో విజయవంతంగా పూర్తి చేశారు.ప్రస్తుతం కేసుపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోంది, స్వాధీనం చేసిన వస్తువులు వన్యప్రాణి సంరక్షణ 1972 నిబంధనల ప్రకారం పరిశీలనలో ఉన్నాయి.జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్,ఐఎఫ్ఎస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వన్యప్రాణి సంరక్షణ చట్టం, 1972 ప్రకారం,వన్యప్రాణుల అవయవాలు,నఖాలు, పళ్ళు లేదా ఇతర భాగాలను కొనుగోలు చేయడం, అమ్మడం లేదా కలిగి ఉండడం తీవ్రమైన నేరం.ఇలాంటి అక్రమ వ్యాపారంలో పాల్గొన్న వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవు.అలాగే ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ వన్యప్రాణుల ఉత్పత్తుల వ్యాపారం, ప్రదర్శన లేదా సేకరణ ఎక్కడైనా గమనించిన వెంటనే అటవీ శాఖ లేదా టాస్క్ ఫోర్స్ అధికారులకు సమాచారం ఇవ్వాలి. వన్యప్రాణుల సంరక్షణ మనందరి సామాజిక బాధ్యత,అని పేర్కొన్నారు.

## మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కలిసిన నూతన ఎంపీడీవోలు



**తల్లాడ, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి ):** మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను నూతనంగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులుగా బాధ్యతలు చేపట్టిన ఆ జిల్లాకు చెందిన ఎంపీడీవోలు కలిశారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపి, పలు సూచనలు చేశారు. విధి నిర్వహణలో అంకితభావంతో పని చేసి ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే విషయంలో ఆదర్శంగా ఉండాలని సూచించారు. కలెక్టర్ ను కలిసిన వారిలో జడ్పీసీఈఓ పురుషోత్తం, ఎంపీడీవోలు గోపిశెట్టి సుస్మిత, అంజలి, వైష్ణవి, సుజాత, దీపిక, ఉన్నారు.

# జయహో పొంగులేటి నినాదాలతో హోరెత్తిన పొంగులేటి అభిమానులు

- కూసుమంచి లో ఘనంగా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి జన్మదిన వేడుకలు
- జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి






**పాలేరు ఆర్సి అక్టోబర్ 28 ప్రజా జ్యోతి** కూసుమంచి మండల కేంద్రం లో రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీని వాసరెడ్డి గారి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయ కులు ఘనంగా నిర్వహించారు.ముందుగా గ్రామం లో భారీ బైక్ ర్యాలీ చేశారు.అనంతరం మంత్రి వర్యు లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు,శ్రీనన్న అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న దానం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. దయాకర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి వర్యులు పొంగు లేటి శ్రీనివాసరెడ పాలేరు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నార న్నారు. పాలేరు ప్రజల ఈ కార్యక్రమంలోపెద్ద కొడుకుగా ఉండి వారి కష్టాలను తీరుస్తున్నారని ఆయన తెలిపారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలను తీరుస్తున్న గొప్ప నాయకుడని ఆయన కొనియాడారు.

## అశ్వస్థతకు గురైన మధిర ఎంఈఓ వై ప్రభాకర్ ని పరామర్శించిన మధిర మండల పిఆర్టియు నాయకులు



**మధిర, ప్రజాజ్యోతి :** మధిర మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ మంగ ళవారం అస్వస్థకు గురై స్థానిక హాస్పిటల్ లో చికిత్స పొంది మధిరలో తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న ప్రభాకర్ ని పిఆర్టియు నాయకులు పరా మర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన అశ్వస్థత నుండి త్వరగా కోలుకోవడం చాలా సంతోషాదయకమని వారు అన్నారు ఈ కార్యక్ర మంలో పిఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ వి రవికుమార్ కొమ్ము శ్రీనివాసరావు రాష్ట్ర బాధ్యులు డి వెంకటేశ్వరరావు (డివి) ఎస్.కె మదార్ మధిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి పోలే సుధాకర్, నాయకులు పురం సంగారావు , పిల్లి నరసింహారావు ఎండి జమీర్ , తెల్ల మేకల శ్రీనివాసరావు చేడే సతీష్ , డి లింగయ్య వి వి ఎన్ రాజు, వి రాములు తదితరులు పరామర్శించారు.

## కూసుమంచి ఎంఈవో గా బాధ్యతలు స్వీకరించిన వీరస్వామి




**పాలేరు ఆర్సి అక్టోబర్ 28 ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా కూసుమంచి మండల విద్యాశాఖ అధికారిగా కూసుమంచి ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయులు రాయల వీర స్వామి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గత కొద్ది రోజుల క్రితం నర్సింహులగూడెం ఉపాధ్యా యుడు విద్యార్థులపై లైంగిక వేధిం పుల విషయంలో అట్టి ఉపాధ్యాయు డిపై చర్యలు తీసుకునే విషయంలో నిర్లక్ష్యం వహించారని డీఈవో శ్రీజ నిన్నటి వరకు పనిచేసిన ఎంఈవో రామా చారిని సస్పెండ్ చేశారు. ఆయన స్థానంలో వీరస్వామి కి బాధ్యతలు ఇస్తూ డీఈవో ఉత్తర్వులను జారీ చేశారు.

## రాజుపేట గ్రామం లో ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



**పాలేరు ఆర్సి అక్టోబర్ 28 ప్రజాజ్యోతి:** పాలేరు నియోజకవర్గ పరిధిలోని కూసుమంచి మండలం రాజుపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయ కులు కోర్ర రమేష్ నాయక్ ఆధ్వర్యంలో పాలేరు శాసన సభ్యులు మరియు రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొర్ర రమేష్ నాయక్ బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ కె మీరా సాహెబ్, యాస సత్యనారాయణ రెడ్డి, ర్యాంకి రెడ్డి,ఎస్ కె హుస్సేన్ పాషా, సంద్ర సైదులు , మందుల ప్రసాద్, ఎల్ ఐ సి వెంకన్న, దాసరి భద్రయ్య, నర్సిరెడ్డి, గోపయ్య, వీరారెడ్డి, సమేష్, చిన్నిరి వీరభద్రం, భూల్యా, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

- భూక్య సురేష్ నాయక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్ర మాలు..
- ముఖ్య అతిథిగా మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు...





**ఖమ్మం రూరల్, ప్రజాజ్యోతి :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమా చార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు భూక్య సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల జలగం నగర్ నందు ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు, పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా తెలియజే శారు. అనంతరం శ్రీనివాసరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పెద్దతండ పరిధిలో గల మోఫీ మానసిక వికలాంగుల కేంద్రంలో మానసిక విక లాంగులతో కేక్ కట్ చేయించి,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు మాట్లాడుతూ రాష్ట్రానికి శ్రీనివాస్ రెడ్డి అందరికీ అనుకూలమైన వ్యక్తి అని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, వారు సుఖ సంతోషా లతో, అభివృద్ధి చెందాలని, ఇంకా ప్రజలకు మెరుగైన సేవలు అందించే శక్తి ఆ భగవంతుడు ప్రసాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు అంబటి సుబ్బారావు, కందుకూరి వెంకట్ నారాయణ, బానోత్ కిషోర్, బానోత్ హరి, అశోక్ నాయక్, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్ పి చారి, వెంకన్న, సంగయ్య, శేషి రెడ్డి, సురేష్ రెడ్డి, రమేష్, కిరణ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## రేమిడిచర్ల గ్రామంలో 33/11 కేవీ నూతన విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన చేసిన తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ఎర్రుపాలెం మండలం రేమిడిచర్ల గ్రామంలో 33/11 కె.వి నూతన విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన చేసిన తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా స్థిరంగా ఉండేలా, రైతు లకు నిరంతర విద్యుత్ అందించేందుకు, పరిశ్రమలకు సౌకర్యాలు కల్పించేం దుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచు కుని విద్యుత్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ ఉపకేంద్రం నిర్మాణం పూర్తయిన తరువాత పరిసర గ్రామా లకు నిరంతర, స్థిరమైన విద్యుత్ సరఫరా లభించనుంది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు భద్రా చలం మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ అయిలూరు వెంకటేశ్వర రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు యరమల పూర్ణ చంద్రారెడ్డి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

- జై పొంగులేటి నినాదంతో డీజే చప్పుల్లతో ఆడపడుచుల కోలాటా నృత్యాలతో మండలలో పండుగ వాతావరణం



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి :** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకకు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పొంగులేటి శ్రీనన్న అభిమానులు అధిక సంఖ్యలో ఇచ్చేసి ముందుగా కొక్కిరేణి స్టేజి వద్దనుండి డీజే పాటలతో కోలాట నృత్యాలతో జై పొంగులేటి జై పొంగులేటి శ్రీనన్న అనే నినాదంతో భారీ జన సంద్రోహంతో ర్యాలీగా బయలుదేరి మండల కేంద్రంలో చావా శివరామకృష్ణ సమక్షంలో కేక్ కట్ చేసి అక్కడికి వచ్చిన నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు స్వీట్లు పంచారు చావా శివరామకృష్ణ మాట్లాడుతూ అభివృద్ధిలో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అడుగుజాడలో నడవాలని రాష్ట్ర ప్రజల కోసం అహర్నిశలు పాటుపడుతున్నారని ఆయన చేసే సేవలో మనం కూడా బాగా స్వామీయులం కావాలని ఆయన పట్ల మనకున్న ప్రేమ అభిమానాలు చూపించాలని ఎల్లప్పుడూ ఆయన ప్రేమానురాగాలు మనపై ఎల్లప్పుడూ కోరుకుంటున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్, మద్దలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్, మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, బత్తుల రవికుమార్, తాటికొండ కిరణ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రాము, జడల రమేష్, సిరి గద్దె ఉపేందర్, గుగ్గిళ్ళ అంబేద్కర్, మండల కోఆప్షన్ షేక్ సైపుద్దీన్, పొట్ల కిరణ్, గోళ్ళ లింగయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్, మేకల సైదులు, వెన్నం సుధాకర్ రెడ్డి, ముక్క పాటి నాగేశ్వరరావు, పుసులూరి సురేష్, పోలేపొంగు నరసింహారావు, చామకూరి శ్రీనివాస్, షేక్ సలీం, గుగులోత్ సురేష్, తిమ్మిడి వెంకట్, సోమనబోయిన మహేష్, జడల రమేష్, మండల ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

- కేక్ కటింగ్ చేసిన నాయకులు



**వేంసూరు అక్టోబర్ 28(ప్రజాజ్యోతి )** మర్లపాడు సెంటర్ నందు రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు విరివిగా పాల్గొన్నారు మండల అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి అట్లూరు సత్యనారాయణరెడ్డి మండల బీసీల అధ్యక్షులు కోటా సత్యనారాయణ మాజీ సర్పంచులు ఎర్ర సత్యం ఎండి పైరుద్దీన్గారు చెన్నకేశవులు భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎండి పైరుద్దీన్జెడ్పిటిసి వెంకటేశ్వరరావు పల్లవాడ మాజీ సర్పంచ్ మల్లెల్లి నరసింహారావు మాజీ ఎంపిటిసి భూక్య నాగులు మాజీ సర్పంచ్ నాయుడు బాపూజీ మండల నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటప్ప రెడ్డి మార్కెట్ కమిటీ సభ్యులు సత్యనారాయణ స్వామి అక్బర్ నడిపల్లి శ్రీనివాసరావు కోటి స్వామి మండల నాయకులు గారు బెంగుగాంది భాను జగన్ మోహన్ రెడ్డి వన్ క్లాస్ చంటి వేణు రమేష్ ఎంపీటీసీ రాఘవరెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు బండి శ్రీనివాస్ రెడ్డి దోర్నాల సురేష్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ మండల పొద్దునుంచి ఫక్రుద్దీన్ నరసింహస్వామి అసలు పాడు కందుకూరు మాజీ సర్పంచ్ ఈశ్వర చారి నాగయ్య కాంగ్రెస్ పార్టీ నాయకలు పాల్గొన్నారు.

## స్వగ్రామం లో ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు



**కల్లూరు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, మరియు సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కల్లూరు మండలం నారాయణ పురం గ్రామం లో స్వగృహం నందు శీనన్న మాతృమూర్తి పొంగులేటి స్వరాజ్యలక్ష్మి సమక్షంలో శీనన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన మండల కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కాంగ్రెస్ మండల నాయకులు మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, భాగం ప్రభాకర్ చౌదరి, కేసర మోహన్ రెడ్డి, కాటేపల్లి కిరణ్, ఉబ్బన శ్రీనివాసరావు, తక్కిళ్లపాటి దుర్గాప్రసాద్, పరిమి భరత్, గోపాల మిత్ర రవి, రామకృష్ణ, గ్రామస్తులు పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.

## పార ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

- ఖమ్మం క్యాంపు కార్యంలో రక్తదాన శిబిరం కేక్ కటింగ్
- వర్ధిల్లు వెయ్యేళ్లు జీవించు నూరేళ్లు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలను మంగళవారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉబ్బలేటి కృష్ణయ్య ఎస్.కె ఎస్.కె ఇమామ్, సమీరా, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వరిపొలాలను పరిశీలించిన మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి



**పాలేరు ఆర్సి అక్టోబర్ 28 ప్రజాజ్యోతి** కూసుమంచి మండలంలోని పెరిక సింగారం గ్రామంలో వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులెవరు పంట కోతలు చేపట్టరాదని , పిడుగులు కూడా పడే అవకాశం ఉన్నందున చెట్ల కింద ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండరాదని సూచించారు.వరి కోతలు మొదలవుతున్నందున కోతల విషయంలో జాగ్రత్తలు పాటించాలని, త్వరలో ప్రారంభం కానున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నవీన్ రైతులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మి ఎమ్మెల్యే రాగమయి

- 66 మందికి 66 లక్షల పంపండి



**సత్తుపల్లి, అక్టోబర్28, (ప్రజాజ్యోతి )** ఆడబిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ ఉన్నదని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సోమవారం రాత్రి స్థానిక క్యాంప్ కార్యాలయంలో 66 మంది ఆడపడుచులకు 66 లక్షల రూపాయల చెక్కులను చేశారు. కళ్యాణ లక్ష్మి 52 మందికి 14 మందికి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రుల ఆధ్వర్యంలో ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ ఉన్నదని, నిరుపేదలు అయ్యి ఉండి పెళ్లి చేసిన ప్రతి ఆడపడుచుకు సంక్షేమ పథకం అందిస్తు న్నామని,ప్రతి ఇంటికి సంక్షేమ పథకం చేరే విధంగా పరిపాలన అందిస్తున్నారని తెలియజేశారు. వీటి వలన నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, కాంగ్రెస్ పార్టీ అంటేనే నిరుపేదల అభివృద్ధి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సత్యనారాయణ, మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలను పరిశీలించిన జిల్లా ఉద్యానా పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి. మధుసూదన్



**పాలేరు ఆర్సి అక్టోబర్ 28 ప్రజాజ్యోతి:** కూసుమంచి మండల పరిధిలో గల కూసుమంచి, గట్టుసింగారం గ్రామాలలో ఉద్యాన పంటలైన అరటి, డ్రాగన్ ఫ్రూట్, అయిల్ పామ్ పంటలను జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి ఎం.వి.మధుసూదన్ సందర్శించారు. రైతులు సాగు చేస్తున్న ఉద్యాన పంటల సాగు వివరాలను తెలుసుకున్నారు. అలాగే సాగులో మరిన్ని మెలుకువలను వివరించి, ఉద్యాన పంటల ద్వారా అధిక లాభాలను పొందవచ్చని సూచించారు. అలాగే రైతులకు ఉద్యాన పంటల పట్ల గల ఆసక్తి, సాగు విధానం పై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్శనలో పాలేరు ఉద్యాన అధికారిణి పి. అపర్ణ, రైతులు గడ్డి సత్యనారాయణ రెడ్డి, చినుమోలు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రైతులకు కపాస్ కిసాన్ ఆప్ పై అవగాహన కల్పించిన వ్యవసాయ శాఖ అధికారులు



**పాలేరు ఆర్సీ అక్టోబర్ 28 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలంలోని నేలపట్ల గ్రామంలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సతీష్ మంగళవారం రైతులకు కపాస్ కిసాన్ ఆప్ గురించి అవగాహన కల్పించారు. రైతులు పత్తి అమ్మడానికి స్లాట్ ఏ విధంగా బుక్ చేసుకోవాలి, ఫోన్ నెంబర్ అప్డేషన్ మొదలగు వాటి గురించి రైతులకు వివరించారు. సీసీఐ కేంద్రాలలో ప్రత్తి అమ్మదలచిన రైతులు ముందుగానే ఏఈఓ ల వద్ద తేమ శాతం పరీక్ష్మించుకొని వెళ్లాలని, తేమ శాతం ఎనిమిది నుండి 12% లోపల ఉండేలా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణాధికారులు వంశీ, నవీన్ మరియు రైతులు పాల్గొన్నారు.

## అడసర్లపాడులో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

- వైరా కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత శిబిరం



**వైరా, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి న్యూస్):** సత్తుపల్లి మండలంలోని అడసర్లపాడు గ్రామంలో లయన్స్ ఐ హాస్పిటల్, వైరా ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిభిరం విజయవంతంగా నిర్వహించారు.ఈ ఉచిత వైద్య శిభిరంలో సుమారు 250మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 50మందికి కంటి అపరషన్స్ గుర్తించారు. భక్తరామదాసు సర్వీస్ సొసైటీ వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు లయన్స్ కంటి ఆసుపత్రి చేస్తున్న సేవలను అభినందించారు. లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ఐ హాస్పిటల్ చైర్మన్, ఐ హాస్పిటల్ నిర్వాహకులు లయన్ శ్యాంబాబు ఉండ్రు, డాక్టర్ రవిచంద్ర, కంటి ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ చైర్మన్ కాసర చంద్రశేఖర్ రెడ్డి, క్యాంపు చైర్మన్ లయన్ పెనుగొండ రమేష్, సత్తుపల్లి లైన్స్ క్లబ్ అధ్యక్షులు గోగడ రవి, సెక్రెటరీ ఎన్.వి.రమణ, ట్రెజరర్ చల్లగుండ్ల అప్పారావు, లయన్స్ క్లబ్ సభ్యులు కంటి వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా పొంగిలేటి జన్మదిన వేడుకలు

- పొంగిలేటి జన్మదినం సందర్భంగా అయ్యప్పలకు అన్నదానం





**కల్లూరు అక్టోబర్ 28 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా కల్లూరు మున్సిపాలిటీ లో అయ్యప్ప స్వాములకు మండల కాంగ్రెస్ నాయకులు పొంగిలేటి ,మువ్వ అనుచరులు కాటేపల్లి కిరణ్ కుమార్, మట్టూరు జనార్దన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీటీసీ సభ్యులు అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అయ్యప్ప స్వాములకు భిక్ష అందించారు. పొంగులేటి జన్మదినం పురస్కరించుకొని గత ఐదు సంవత్సరాల నుండి పొంగులేటి జన్మదినం సందర్భంగా అయ్యప్ప దీక్ష స్వాములకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కాటేపల్లి కిరణ్, మట్టూరు జనార్ధన్ తెలిపారు. పొంగులేటి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని అయ్యప్ప స్వామిని కోరారు.అనంతరం కల్లూరు మెయిన్ రోడ్డు ఆటో నగర్ లో ఇలియాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి బాణసంచి కాల్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత అయ్యప్ప భక్తబృందం,యువకులు పొంగులేటి అభిమానులు తరితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఇంటింటి ప్రచారం మట్టా దయానంద్





- ప్రజా సంక్షేమ పథకాలే నవీన్ యాదవ్ గెలిపిస్తాయి

**సత్తుపల్లి అక్టోబర్28(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలే నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో ప్రజల గెలిపిస్తారని డివిజన్ ఇంచార్జ్, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కోసం ఆయన ఇంటింటా ప్రచారం,షాప్ టు షాప్ కరపత్రాలను పంపిణీ చేశారు. కళ్యాణ్ నగర్ లోని 76,77,78,91 బూత్ లలో గడపగడపకు కరపత్రాలతో ప్రచారం చేశారు. కాంగ్రెస్ పాలన ఏర్పడిన తక్కువ కాలంలోనే ఎన్నో సంక్షేమ పథకాలు అందజేసింది అని, మంచి వ్యక్తిని గెలిపించుకుంటే అభివృద్ధికి లోటు ఉండదని, కాంగ్రెస్ పార్టీతోనే ప్రతి ఒక్కరి అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరికి వివరించారు. దుకాణాలలో వంటలు చేస్తూ షాపు యజమానులను పలకరిస్తూ, సంక్షేమ పథకాలు వివరిస్తూ, నవీన్ యాదవ్ గురించి చెప్తుతూ, రాష్ట్రంలో ప్రజా పాలన సంక్షేమ అభివృద్ధి దిశలో పయనిస్తుందని మీ అమూల్యమైన ఓటు నవీన్ కు వేసి గెలుపుకి సహకరించాలని ఆ ప్రజలకు వివరించారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి,అంజి ప్రసాద్,తమ్మిశెట్టి గణేష్, తదితరులు ఉన్నారు.

## నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ కు అత్యంత ప్రతిష్టాత్మకమైన ఐఎస్ఓ సర్టిఫికెట్లు



**మధిర ప్రజా జ్యోతి** నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ కు అత్యంత ప్రతిష్టాత్మకమైన రెండు ISO సర్టిఫికేట్లు దక్కినాయని ఈ రెండు సర్టిఫికెట్లను ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా మధిర కార్యక్రమంలో ఎన్పీడీసియల్ సీఎండీ గారికి అందచేసారు.విద్యుత్ పంపిణీ కార్యకలాపాలు, సబ్ స్టేషన్ల నిర్వహణ, సబ్ స్టేషన్ నిర్మాణాల్లో అత్యుత్తమ నాణ్యతను గుర్తిస్తూ ISO 9001:2015 క్వాలిటీ మేనేజ్ మెంట్ సిస్టమ్ సర్టిఫికేట్ ప్రదానం చేయబడిందనీ ఇదో ఎంతో గర్వ కారణమని అన్నారు.అదేవిధంగా, ఉద్యోగుల భద్రతపై అనునిత్యం తీసుకుంటున్న చర్యలకు గాను అలాగే విద్యుత్ అధికారుల పల్లె బాట, పట్టణ బాట వంటి కార్యక్రమాలు , భద్రతా నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ సంస్థ అనుసరిస్తున్న సురక్షా ప్రమాణాలను గుర్తిస్తూ ISO 45001:2018 ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీ మేనేజ్ మెంట్ సర్టిఫికేట్ కూడా ప్రదానం చేయబడిందనీ పేర్కొన్నారు.ఈ ప్రతిష్టాత్మక సర్టిఫికేట్లు HYM ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థచే జారీ చేయబడ్డాయి.తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా NPDCL సంస్థ రెండు ISO (9001 & 45001) సర్టిఫికేట్లను పొందడం ద్వారా కార్యనిర్వహణలో అత్యుత్తమ పనిప్రదేశాలలో , భద్రత పరంగా ఒక మైలు రాయి నిలుస్తుందని స్పష్టం చేశారు.

## అదృశ్యమైన బాలికను చాకచక్యంగా పట్టుకున్న ముదిగొండ పోలీసులు



**ముదిగొండ అక్టోబర్ 28( ప్రజా జ్యోతి )** నేలకొండపల్లి మండలానికి చెందిన ఓ బాలిక ముదిగొండలో తన బంధువుల ఇంట్లో నుంచి వెళ్లిపోయి అదృశ్యమైన బాలికను చాకచక్యంగా పట్టుకున్న ముదిగొండ పోలీసులు ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయి అదృశ్యమైన బాలిక ఆచూకీ కనుక్కునేందుకు రెండు పోలీస్ బృందాలను ఏర్పాటు చేసిన సీఐ మురళిఓ పోలీస్ బృందం చాక చాక్యంగా కోదాడ బస్ స్టాప్ లో ఉన్న బాలికను పట్టుకొని సీఐ మురళి ఆదేశాలతో తల్లిదండ్రులు, బంధువులకు బాలికను పోలీస్ సిబ్బందితో అప్పగించిన ఎస్సై హరిత తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధవహిస్తూ వారి నడవడికను నిత్యం గమనిస్తూవుండాలని సూచించిన సిఐ మురళి

## టీటీడీ కళ్యాణ మండపంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

- జన హృదయ నేత పొంగిలేటి శీనన్న జన్మదిన వేడుకలు
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి



**కల్లూరు అక్టోబర్ 28 ప్రజా జ్యోతి** కల్లూరు పట్టణం టీటీడీ కళ్యాణమండపంలో షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ మరియు కల్లూరు మండలం ముద్దుబిడ్డ రాష్ట్ర మంత్రివర్యులు భూ భారతి చట్టాన్ని తెచ్చిన జన హృదయ నేత పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను సత్తుపల్లి శాసనసభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కల్లూరు ప్రాంత నారాయణపురం ముద్దుబిడ్డ అయినా పొంగులేటి శీనన్న కి పుట్టినరోజున కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు అభిమానులు నడుమ సత్తుపల్లి శాసనసభ్యులు ఆడపడుచు ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి ఏఎంసి భాగం నీరజ ప్రభాకర్ చౌదరి చేతుల మీదుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర కీలక శాఖలు నిర్వహిస్తున్న మంత్రివర్యులు పొంగులేటి శీనన్న సుఖ సంతోషాలతో జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పాటు పడుతుందని మధ్యతరగతి కుటుంబాల ఆడపిల్లల పెళ్లిళ్లు చేయడంలో ప్రభుత్వం షాదీ ముబారక్ కళ్యాణి లక్ష్మి ద్వారా లక్ష రూపాయలు సహాయం చేస్తూ మహిళా అభివృద్ధికి తోడ్పడుతుందని షాదీ ముబారక్ కళ్యాణ్ లక్ష్మి మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల విషయంలో ఆలస్యం లేకుండా చెక్కుల విడుదలకు సహాయపడుతున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, తహసిల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎస్సై హరిత, ఆర్ ఐ ఉమా, జి పి ఓ లు కల్లూరు మున్సిపాలిటీ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, కల్లూరు మండలం సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, భాగం ప్రభాకర్ చౌదరి, ఏనుగు సత్యంబాబు, తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, జె కృష్ణారెడ్డి, బి మాధవ్, వీరబాబు, బత్తుల రాము, కేసర మోహన్ రెడ్డి, పరిమి భరత్, దామాల రాజు, బైర్ల కాంతారావు, ఉబ్బన రాంబాబు, జంగం నరసింహారావు, బీసీ నాయకులు ఆళ్లకుంట నరసింహారావు, తురాబ్ ఆలీ, ఉస్మాన్, ఎనుముల రుక్మిణి రాము, మోహన్ నాయక్, శివ నాయక్, మూకర విజయ రావు, దామల సురేష్, ఎన్ కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

